ప్రచారంలో మాట్లాడుతున్న బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

బిఎస్‌పి, బిఆర్ఎస్ మధ్య ఘర్షణ

- పోలీసు స్టేషన్ ఎదుట ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బైఠాయింపు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూరు (టి) నియోజకవర్గంలో ఆదివారం రాత్రి బహుజన సమాజ్ పార్టీ, భారత రాష్ట్ర సమితి నాయకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ సంఘటనలో ఈ రెండు పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. నియోజకవర్గంలోని కాగజ్‌నగర్ పట్టణంలో ఆదివారం రాత్రి ఏడు గంటల సమయంలో బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతుండగా.. బిఆర్ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రచార వాహనం సమీపంలోనే నిలిపి పెద్ద శబ్దంతో ప్రచారం చేపడుతుండటంతో ప్రవీణ్‌కుమార్ ఆ వాహనాన్ని అక్కడి నుంచి వెళ్లిపోవాలని, లేదా శబ్దం తక్కువ చేయాలని విజ్ఞప్తి చేశారు. అయినా వాహనం తీయకపోవడం, శబ్దం తక్కువ చేయకపోవడంతో అక్కడే ఉన్న బిఎస్‌పి నాయకులు, కార్యకర్తలు వాహనం వద్దకు వెళ్లగా వాహనం వద్ద ఉన్న బిఆర్ఎస్ నాయకులకు, వీరికి మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. దాంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. తమ ప్రచారాన్ని బిఆర్ఎస్ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేసినా పోలీసులు చోద్యం చూస్తుండడాన్ని నిరసిస్తూ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మధ్యలోనే సమావేశం ఆపి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి బైఠాయించారు. తక్షణమే వారిపై చర్య తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరించారు. దాంతో పోలీసులు బీఎస్‌పీ నాయకులు సయ్యద్ ఫయీమ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్పతో పాటు ఆ పార్టీ నాయకులు కోనేరు ఫణి, కోనేరు వాసు, లలిత్, అన్నుమన్, అలీంలపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా బిఎస్‌పి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో పాటు పలువురు తనను చంపుతానని బెదిరింపులకు పాల్పడుతూ తన వద్ద ఉన్న రూ. 25 వేలను లాక్కున్నారని బిఆర్ఎస్ ప్రచార వాహనం డ్రైవర్ అలీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో పాటు ఆయన కుమారుడు ఆర్ఎస్ పుణీత్, నాయకులు ఎండి షబ్బీర్, షేక్‌చాంద్, పి తిరుపతి, ముతాఫిజ్, అర్షద్‌హుస్సేన్, యూస్‌మాన్, తన్నీరు పోచం, దుర్గం ప్రవీణ్, ఓమాన్, సల్మాన్, మజీద్, నజీద్‌లపై కేసు నమోదు చేసినట్టు టౌన్ సీఐ బి స్వామి తెలిపారు.

కుట్రలతో గెలవాలని బిఆర్ఎస్ ప్రయత్నం

- టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

బిఆర్ఎస్ నేతలు కుట్రలతో గెలవాలని చూస్తున్నారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి ఆదివారం తన నివాసంలో మీడియా మాట్లాడారు. గువ్వల బాలరాజుపై దాడి విషయంలో తమపై కెటిఆర్ ఆరోపణలు తగవన్నారు. గువ్వల బాలరాజే అడ్డువచ్చిన వారిపై దాడి చేశారని ఆరోపించారు. ఇదంతా ప్రశాంత్ కిషోర్ స్ట్రాటజీ అని.. ఆయన ఎక్కడ ఉంటే అక్కడ ఇలాంటి డ్రామాలు సాధారణమని అన్నారు. గువ్వల బాలరాజు కనిపించిన వారిపై దాడులు చేస్తారు. అసెంబ్లీలో కూడా గువ్వల బాలరాజు ప్రవర్తన అందరూ చూశారు. జెడ్పీ సమావేశంలో మక్తల్ ఎమ్మెల్యేపై దాడి చేశారు. గువ్వల బాలరాజు డబ్బులు పంచుతున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసులకు చెప్తే మా వారిపైనే కేసులు పెట్టారని రేవంత్ తెలిపారు.

"గువ్వల బాలరాజుపై దాడి అనేది అంతా డ్రామా. ప్రశాంత్ కిషోర్ వ్యూహకర్తగా ఉన్న రాష్ట్రాల్లో ఇలాంటి కుట్రలు సాధారణం. రాజకీయ లబ్ధి కోసమే ఇలాంటి ఘటనలు. ఎపిలో కోడికత్తి ఘటన, బెంగాల్‌లో మమతా బెనర్జీ కాలి గాయం. ఘటనలే ఇందుకు ఉదాహరణ. కొత్త ప్రభాకర్‌రెడ్డి, గువ్వలపై దాడి ఘటనలు కుట్రలో భాగమే. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన నిందితుడిని ఇప్పటివరకు మీడియాకు ఎందుకు చూపలేదు. కొత్త ప్రభాకర్‌రెడ్డి దాడి ఘటన విచారణ వివరాలు బయటపెట్టాలి. ఇప్పటివరకు నిందితుడు రాజు రిమాండ్ రిపోర్టు బయటపెట్టలేదు." అని రేవంత్ రెడ్డి విమర్శించారు.

గాయపడ్డ ప్రభాకర్ రెడ్డి నడుస్తుంటే.. మంత్రి హరీష్ పరుగెత్తి సురభి డ్రామాను మించి నాటకాలాడారని విమర్శించారు. ఈ దాడి వెనక కాంగ్రెస్ ఉందని కెసిఆర్ కుటుంబమంతా ప్రచారం చేసింది...కానీ దాడిలో కుట్ర కోణం లేదని పోలీసులే చెప్పారన్నారు. హరీష్ రావుకు... దాడికి పాల్పడ్డ యువకుడి ఫోన్ సంభాషణ ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు. హరీష్ అనుచరులు, రాజుకు మధ్య ఫోన్ సంభాషణ ఏమైనా ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు.. మరో 15 రోజుల్లో ఇంకో మూడు ఘటనలు జరుగుతాయి అని కెటిఆర్ చేసిన ప్రకటనపై ఎన్నికల అధికారులు ఎందుకు సుమోటోగా కేసు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కర్ణాటక నుంచి కూలి మనుషులను తెచ్చి కాంగ్రెస్‌పై దుష్ప్రచారం చేస్తే ప్రజలు తిప్పికొట్టారని చెప్పారు.

కాంగ్రెస్ వస్తే ఆగమాగమే

- వ్యవసాయం గురించి రాహుల్‌కు ఏం తెలుసు?
- గోదావరి వరదల కట్టడికి కరకట్ట కట్టి తీరుతాం..
- ఆరునూరైనా... గెలుపు తథ్యం
- ప్రజా ఆశీర్వాద సభల్లో సిఎం కెసిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వస్తే ఆగమాగమేనని, అందుకే ఓటు అలవోకగా వేయొద్దని, మీరు వేసే ఓటు ఐదేండ్ల భవిష్యత్‌ను నిర్ణయిస్తుందని సిఎం కెసిఆర్ అన్నారు. ధరణి తీసి బంగాళాఖాతంలో వేస్తమని కాంగ్రెస్ అంటుందని, ధరణిని వేస్తారా? రైతులను వేస్తారా? అసలు మీ పాలసీ ఏంది? అంటూ ఎన్నిసార్లు అడిగినా కాంగ్రెస్ నుంచి సమాధానం రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి వరదల ముంపు నివారణకు కరకట్టను కట్టితీరుతామని హామీ ఇచ్చారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం, పినపాక, వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో సిఎం కెసిఆర్ పాల్గొని మాట్లాడారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడులో నిర్వహించిన సభలో మాట్లాడుతూ.. వ్యవసాయం గురించి రాహుల్ గాంధీకి ఏం తెలుసని, గోల్‌మాల్ మాటలతో కాంగ్రెస్ నాయకులు.. మిమ్మల్ని బురిడీ కొట్టించాలని చూస్తున్నారని, ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. రాహుల్ గాంధీ, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి.. ధరణిని తీసి బంగాళా ఖాతంలో వేస్తామని బహటంగానే ప్రకటిస్తున్నారని, ధరణిని రద్దు చేస్తే దళారుల, పైరవీదారుల, లంచాల రాజ్యం వస్తుందని, ప్రజలందరూ ఏది కావాలో తేల్చుకోవాలని సూచించారు. రైతుల కష్టాలు తెలిసిన తాను రాష్ట్రంలో 24 గంటల పాటు కరెంటు ఇస్తుంటే.. కాంగ్రెస్ వాళ్ళు ఐదు గంటలు చాలు.. మూడు గంటలు చాలు.. అంటూ మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శమన్నారు. అవగాహన లేని కాంగ్రెస్ వల్ల ఈ రాష్ట్రానికి మేలు కంటే కీడే ఎక్కువ జరుగుతుందని, కాంగ్రెస్ అధికారం కోసం తహతహలాడుతుందని, కాంగ్రెస్ వస్తే ప్రజా క్షేమాన్ని విస్మరిస్తారని ఆరోపించారు. గోదావరి వరదల వల్ల మన్యం ప్రాంతం అతలాకుతలమవుతుందని., దీనిపై కరకట్ట నిర్మాణానికి రూ.2500 కోట్లతో ప్రతిపాదన తయారు చేశామని, అధ్యయనం జరుగుతుందని, మళ్లీ ఎన్నికల్లో గెలిచి కరకట్ట నిర్మాణాన్ని చేపడతామని, తానే స్వయంగా శంకుస్థాపన చేస్తానని ప్రకటించారు. పినపాక నియోజవర్గంలో రేగా కాంతారావును, భద్రాచలంలో తెల్లం వెంకటరావు, అశ్వారావుపేటలో మెచ్చా వెంకటేశ్వరరావును గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపెడతానని తెలిపారు. సభల్లో ఖమ్మం, మహబూబాబాద్ ఎంపిలు నామా నాగేశ్వరరావు, మాలోతు కవిత, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు మద్దిరాజు రవిచంద్ర, కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఇన్‌చార్జి కోనేరు సత్యనారాయణ, దిండిగల రాజేందర్, జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఆరునూరైనా... గెలుపు తథ్యం

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో నిర్వహించిన సభలో కెసిఆర్ మాట్లాడుతూ.. ప్రజలు మా వైపే ఉన్నారని, ఆరునూరైనా గెలుపు తథ్యమని.. కిందటి సారి కన్నా ఎక్కువ సీట్లలో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దామని, ఏటా మూడు కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించగలిగామని తెలిపారు. తలసరి ఆదాయ సాధనలో నెంబర్ వన్‌గా నిలబెట్టామన్నారు. గులాబీ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసం.. తద్వారా ప్రజల ఆకాంక్షలు నేరవేర్చడం కోసమని, ఈ పదేండ్లలో కృష్ణ, గోదావరి నదులపై ప్రాజెక్టులు నిర్మించుకున్నామని తెలిపారు. ఇంటింటా తాగు నీటిని సరఫరా చేస్తున్నామని, కాళేశ్వరం వంటి ప్రాజెక్టులతో ప్రతి ఎకరానికి సాగు నీరు అందించామన్నారు. జిల్లాకు ఆనుకొని రెండు నదులున్నా గత కాంగ్రెస్ ముఖ్యమంత్రులు మంచినీళ్ల ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. ధరణి లేకపోతే రైతు బంధు, రైతు బీమా, బ్యాంకుల్లో అప్పు ఎట్లొస్తది అంటూ ప్రశ్నించారు. ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కరెంట్ లేదని, ఒక్క తెలంగాణలోనే 24 గంటల కరెంట్ ఇస్తున్నట్టు చెప్పారు. ఎన్నికల్లో ఏ పార్టీ ఏంటో.. దాని వైఖరేంటో తెల్సుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ పార్టీ నుంచి నిలబడే అభ్యర్థి చిత్తశుద్ధి ఏంటో పరిశీలించి ఓటు వేయాలని సూచించారు. అభివృద్ధిపై ఊర్లల్లో.. బస్తీల్లో చర్చ పెట్టాలని, నిజనిజాలపై నిగ్గు తేల్చాలని, అప్పుడే పరిణితి చెందిన ప్రజాస్వామ్య వ్యవస్థ నిలబడుతూ ప్రజలు గెలుస్తారన్నారని తెలిపారు. మరోసారి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సభలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోతు కవిత, బిఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి, వీ.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రాజాసింగ్‌పై ఒవైసి ఎందుకు పోటీ చేయలేదు?

- రేవంత్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో : అసదుద్దీన్ ఓవైసీ శర్వాణి కింద పైజామా లేదనీ, కాకీ నిక్కర్ ఉందని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి విమర్శించారు. ముస్లింల హక్కుల కోసం పోరాడాలని అసద్ తండ్రి అతన్ని బారిష్టర్ చదివిస్తే, అతను మాత్రం ముస్లింలను ఇబ్బంది పెడుతున్న బిజెపికి మద్దతుగా నిలిచారని తెలిపారు. సిఎం కెసిఆర్, పిఎం మోడీ లాంటి దొంగలను కాపాడేందుకు అబద్ధాలాడుతున్న ఒవైసి, రాజాసింగ్‌పై ఎందుకు పోటీ చేయడం లేదు..? అని ప్రశ్నించారు. కర్ణాటక ఎన్నికల సమయంలో మోడీ, అమిత్ షాల సన్నిహితునికి ఒవైసి తన ఇంట్లో పార్టీ ఇచ్చారని ఆరోపించారు. కాదంటే భాగ్యలక్ష్మి దేవాలయమైనా సరే లేదా మక్కా మసీదు అయినా సరే తాను ప్రమాణం చేసేందుకు సిద్ధమనీ, సవాల్‌కు ఒవైసి సిద్ధమా? అని ప్రశ్నించారు.

4 నెలల కనిష్ఠానికి రిటైల్ ద్రవ్యోల్బణం

దిల్లీ: దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టింది. ఆహార పదార్థాల ధరలు తగ్గడంతో వినియోగదారుల ధర సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో 4.87 శాతంగా నమోదైందని కేంద్ర గణాంక కార్యాలయం తెలిపింది. ఇది నాలుగు నెలల కనిష్టం. అంతకుముందు సెప్టెంబర్ నెలలో నెల 5.02 శాతంగా ఉంది. చివరిగా జూన్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 4.87 శాతంగా నమోదైంది. 2022-23 ఆర్థిక

సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం 6.7 శాతంగా నమోదైన సంగతి తెలిసిందే. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) రిటైల్ ద్రవ్యోల్బణం 5.4 శాతంగా నమోదు కావొచ్చని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అక్టోబర్ నెల ఎంపిసి భేటీలో అంచనా వేసింది. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 2-6 శాతం మధ్య ఉంచే బాధ్యతను ప్రభుత్వం ఆర్‌బిఐకి అప్పగించింది. దీంతో పరిస్థితులను బట్టి రెపో రేటును పెంచుతూ వచ్చింది.

ధన బలానికి.. జన బలానికి మధ్య పోటీ

- రంగులు మార్చే రాజకీయాలను చిత్తుగా ఓడించాలి
- పాలేరులో ఎర్రజెండా ఎగరటం ఖాయం
- సిపిఎం పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఈనెల 30న పాలేరులో జరుగుతున్న ఎన్నికల్లో ధన బలానికి.. జన బలానికి.. మధ్య పోటీ జరుగుతుందని, ఈ ఎన్నికల్లో ఎర్రజెండా ఎగరటం ఖాయమని సిపిఎం పాలేరు నియోజకవర్గం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మోటాపురం, రాజేశ్వరపురం, అమ్మగూడెం, చెన్నారం, కొత్తూరు, మంగ్రాజుపల్లి గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, మంగళహారతులు, పూలమాలలతో తమ్మినేనికి జనం నీరాజనం పలికారు. ఆయా గ్రామాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత ఎన్నికల్లో బూర్జువా పార్టీలు భారత రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించేలా, ప్రజాస్వామ్య విలువలను మంట కలిసేలా వ్యవహరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులు రాజకీయాల్లో చేరి కలుషితం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వార్థ ప్రయోజనాల కోసం అధికార దాహంతో పూటకో పార్టీ మారుతూ ప్రజా సమస్యలను విస్మరిస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ వ్యక్తులు చట్టసభలకు వెళ్లడంతో పేదల సమస్యలను పట్టించుకోవడం లేదని, అసలు వాటిపై చర్చే ఉండటం లేదన్నారు. అసెంబ్లీలో ఏనాడు ప్రజా సమస్యలపై గళమెత్తని వారిని, అవకాశవాదం, డబ్బు మదం, అహంకారంతో రంగులు మార్చే రాజకీయాలను రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు. అనంతరం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్ మాట్లాడుతూ.. పాలేరు నియోజకవర్గం కార్పొరేట్లపరం కాకుండా రక్షించుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు అమరవీరుల సాక్షిగా టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఓడించి జనం కోసం నికరంగా నిలిచే సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. తమ్మినేని ప్రతి ఓటరు మదిలో నిత్యం మెదిలే వ్యక్తి అన్నారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న తమ్మినేని

17న తెలంగాణకు రాహుల్

- ఆరు రోజులపాటు ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ అగ్రనేత, ఎంపి రాహుల్ గాంధీ ఆరు రోజులపాటు రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగానే ఆయన టూర్ ఖరారైనట్లు తెలుస్తున్నది. 23 వరకు ఇక్కడే ఉండనున్నట్లు సమాచారం. 17న పాలకుర్తి, వరంగల్, భువనగిరిలో కాంగ్రెస్ నిర్వహించే సభల్లో పాల్గొంటారు. అక్కడి నుంచి వరుసగా ఆరు రోజుల పాటు సభల్లో పాల్గొననున్నారు. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ప్రతీ నియోజకవర్గంలోనూ పార్టీకి చెందిన అగ్రనేతల పర్యటనలు ఉండేలా కాంగ్రెస్ కసరత్తులు చేస్తున్నది. ఈ క్రమంలోనే ఒకే రోజు కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సమావేశాలు ఉండేలా ప్లాన్ చేస్తున్నది.

IN THE COURT OF IIND ADDL. DISTRICT JUDGE CUM MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL, KURNOOL AT: ADONI
I.A.NO.1074/2023 IN M.V.O.P. No.41/2019

Mangali Saranappa. ...Petitioner
Vs
C.Chennakeshavulu and 2 Others. ...Respondents

NOTICE TO THE RESPONDENT NO. 2.

To,
Respondent No.2.
Sanda Chandramouli S/O S.Ramulu, Hindu, Aged about 42 Years, Owner of car bearing No. AP 22 AG 9999, H. No.18-189/4/B, Sanjaya Nagar Colony, DA, Nagar Kurnool, Telanagana State.

Where as the above named petitioner filed petition Under Section 166 (1) (a) of Motor Vehicles Act for claiming compensation against you for the injuries sustained by the petitioner. Hence you are hereby required to appear before this court on 16.11.2023 at 10.30 AM in person or through an advocate and answer the said claim petition, otherwise the matter will be decided exparte.

(By Court Order)
V. Lakshmalah,
B. Com. B.L.,
Advocate,
Yemmiganur Town, Kurnool Dist.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE, KURNOOL DISTRICT, AT: ADONI
I.A.NO. 116 OF 2022 IN O.S. NO. 2 OF 2016.

BETWEEN:
Sri. SAKAREY SAI PRASAD ... PETITIONER/ PROPOSED PLAINTIFFNO.2
SAKAREY TEJAPPA ... PETITIONER/ PLAINTIFF NO.1
AND
SMT S.SAVITRI BAI
And others ... RESPONDENTS/ DEFENDANTS/ PRO.DEF.NOS.20 & 21

To
20. Smt. Shambu Sirisha W/o S.Santhosh Aged about 44 years, Occ: Govt.Employee Plot No.246, Dwaraka Nagar, Uppal Medchal-Malkajgiri District - 500039
21. Smt. V. Prathyusha W/o V.Devendar Aged about 42 years, Occ: Housewife H.No.8-2-150, Bhagath Nagar, Karimnagar - 505001

The Petitioner/Proposed Plaintiff No.2 had filed the above I.A. seeking to implead him as Plaintiff No.2 and also Respondents/Proposed Defendant Nos.20 & 21 as Defendant Nos.20 & 21 in the above suit being the legal heirs of Plaintiff. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above I.A. and the matter is posted to 04.12.2023 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/- T.L.V.SUBRAMANYAM SHARMA,
Advocate
Adoni, Kurnool District
Phone: 9393027712

ఖరీదైన నియోజకవర్గాలు

- పార్టీ, అభ్యర్థి ఎవరైనా డబ్బే ప్రాధాన్యం
- కోట్లు ఖర్చుపెట్టేందుకు వెనుకాడని నేతలు
- వార్డు మెంబర్ నుంచి రాష్ట్ర స్థాయి నేత వరకూ ముడుపులు
- చేరికలు, ప్రచారాలకు భారీగా ఖర్చు
- కొడంగల్, మహేశ్వరం, తాండూరు, శేరిలింగంపల్లిలో తీవ్ర పోటీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఎన్నికలు అంటేనే డబ్బు. నేడు రాజకీయాల్లో గెలుపోటములను ఈ డబ్బే తీవ్ర ప్రభావం చేస్తోంది. 'బ్యాలెట్ బాక్స్ నుంచి ప్రజాసేవకుడు ప్రజాప్రతినిధిగా వస్తాడని' అంబేద్కర్ చెప్పిన మాటలు కాస్తా పక్కకు పోయి 'డబ్బు సంచుల నుంచి ప్రజాప్రతినిధి వస్తాడు' అనేది ప్రచారంలోకి వచ్చింది. గతంలో హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో ఎంత ఖర్చు చేశారు అన్నది ఊహకు అందని విషయం. ప్రస్తున్న ఎన్నికల్లో కూడా కొన్ని నియోజకవర్గాలు ఖరీదైనవిగా మారాయి. కోట్లల్లో ఖర్చు చేసే పరిస్థితి నెలకొంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 'ఖరీదైన' నియోజకవర్గాలపై కథనం.

ఆయా రాజకీయ పార్టీలు రూ.కోట్లు ఖర్చు చేయగల అభ్యర్థులను బరిలో దింపడంతో ఎన్నికలు చాలా ఖరీదైనవిగా మారాయి. ఒక్కో నియోజకవర్గంలో సుమారు రూ.100 కోట్లుకుపై మాటే ఖర్చు చేయడానికి అభ్యర్థులు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. ప్రధానంగా అర్బన్ ప్రాంతమైన శేరిలిగంపల్లి, రాజేందర్‌నగర్, మహేశ్వరం, ఎల్‌బీనగర్, తాండూరు, కొడంగల్ నియోజకవర్గాల్లో ఎన్నికల ఖర్చు కోట్లల్లో ఉండనుంది. డబ్బు ఎంత ఖర్చు అనేది కాదు.. గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్రచార కూలి నుంచి అగ్రనాయకత్వం వరకు ఎవరినీ వదలకుండా డబ్బులతో కొనుగోలు చేస్తున్నారు. కుల సంఘాలు మొదలుకుని, ప్రభుత్వ ఉద్యోగ సంఘాలతోనూ బేరసారాలు చేస్తున్నారు. అంగట్లో సరుకును కొనుగోలు చేసిన చందంగా వార్డు మెంబర్ల నుంచి రాష్ట్ర స్థాయి నేత వరకు రేటు కడుతున్నారు. మరోవైపు ఎన్నికల ప్రచారానికి పెరిగిన సాకేతికను ఉపయోగించుకుంటున్నారు. డిజిటల్ మొబైల్స్ ద్వారా ప్రచారం మొదలు, ఇంటింటికీ కరపత్రం పంపిణీ చేసేందుకు కూలి వరకు డబ్బులు పే చేయాల్సిందే. ఒక పార్టీ అభ్యర్థి ప్రచార కూలికి రూ.500 ఇస్తే.. మరో పార్టీ అభ్యర్థి రూ. వెయ్యి ఇచ్చేందుకు కూడా వెనకాడటం లేదు.

తగ్గేదేలే...!

ఎన్నికల ఖర్చులో తగ్గేదేలేదని అభ్యర్థులు పోటీ పడి మరీ డబ్బులు కుమ్మరిస్తున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సుమారు రూ.500 కోట్లు చేతులు మారనున్నట్టు తెలుస్తోంది. ఒక్కో అభ్యర్థి రూ.200 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధమైనట్టు ఆ పార్టీ శ్రేణులే చెబుతున్నారు. ఇంటింటికీ పార్టీ గుర్తును, మ్యానిఫెస్టోను ప్రచారం చేసే వ్యక్తికి ఇక్కడ రోజుకు రూ. 1500 నుంచి 2000 వరకు ఖర్చు చేస్తున్నారు. రాజేందర్‌నగర్ నియోజవర్గంలో సైతం ఇదే తంతు కొనసాగుతోంది. ఇక్కడ ఎన్నికల బరిలో నిలిచిన వారుసైతం రియల్ ఎస్టేట్ వ్యాపారులు కావడంతో ఎన్నికల సైతం వ్యాపారం మూడ్‌లో కొనసాగనున్నాయి.

మహేశ్వరం నియోజకవర్గం అర్బన్, సెమీ అర్బన్ ప్రాంతమైనప్పటికీ ఎన్నికల ఖర్చు అర్బన్ ప్రాంతాన్ని మించనుందని ఆయా పార్టీల శ్రేణులు చెబుతున్నాయి. బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మంత్రి సబితాఇంద్రారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, బిజెపి అభ్యర్థి శ్రీరాములు ముగ్గురి మధ్య తీవ్ర పోటీ ఉంది. ఎంతైనా ఖర్చు పెట్టేందుకు అభ్యర్థులు సిద్ధమయ్యారు. ఎక్కడిక్కక్కడ లీడర్లను కొనుగోలు చేస్తున్నారు.

వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి మధ్య ప్రచారంలో కాసుల వర్షం కురుస్తోంది. కొండగల్ నియోజకవర్గంలో టిపిసిసి రేవంత్‌రెడ్డి గెలుపు కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మకం కావడంతో అక్కడ కూడా డబ్బు ప్రభావం తీవ్రంగా ఉండనుంది. రేవంత్‌ను ఓడించేందుకు బిఆర్ఎస్ సైతం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. ఇక్కడ పోటాపోటీగా డబ్బు ఖర్చు చేస్తున్నారు.

సన్నగిల్లుతున్న సామాన్యుడి ఆశలు

ప్రస్తుతం ఎన్నికల ఖర్చును చూసిన సామాన్యుడు ప్రజాప్రతినిధి కావాలన్న ఆశలు అవిరి అవుతున్నాయి. ఎన్నికల్లో వ్యాపారవేత్తల రంగప్రవేశంతో ఓటు సరుకైంది. ఓటు అనే సరుకును కొనుగోలు చేసే శక్తి పెట్టుబడిదారులకు మాత్రమే సాధ్యమన్న పరిస్థితి నెలకొంది.

PRAJAY
Prajay Engineers Syndicate Ltd.
CIN:L45200TG1994PLC017384
Regd. Office: 1-10-63 & 64, 5th Floor, Prajay Corporate House, Chikoti Gardens, Begumpet, Hyderabad, Telangana 500016, India, Phone : 04066285566, Email : pesl.cs@prajayengineers.com, investorrelations@prajayengineers.com
website: www.prajayengineers.com

STATEMENT OF STANDALONE AND CONSOLIDATED UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED 30-09-2023

(Rs. in Lakhs)

S. No.	Particulars	Standalone			Consolidated		
		Quarter ended 30.09.2023	Six Months ended 30.09.2023	Corresponding Quarter ended 30.09.2022	Quarter ended 30.09.2023	Six Months ended 30.09.2023	Corresponding Quarter ended 30.09.2022
1.	Total Income from Operations	347.50	1182.03	749.85	351.46	1193.87	749.85
2.	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and / or Extraordinary items)	(565.32)	(715.73)	(228.33)	(676.85)	(851.16)	(235.81)
3.	Net Proft / (Loss) for the period before tax (after Exceptional and / or Extraordinary items)	(565.32)	(715.73)	(228.33)	(676.85)	(851.16)	(235.81)
4.	Net Profit / (Loss) for the period after Tax (after Exceptional and / or Extraordinary items)	(551.17)	(752.82)	(237.39)	(662.92)	(888.69)	(245.13)
5.	Total Comprehensive income for the period [Comprising profit / (loss) for the period (after tax) and other Comprehensive	(549.37)	(750.87)	(237.31)	(661.12)	(886.74)	(245.05)
6.	Paid up equity Share Capital (face value of Rs. 10/- each)	6993.58	6993.58	699.58	6993.58	6993.58	6993.58
7.	Earning for share (of Rs.10/- each) in Rs. (not Annualised)						
	1. Basic (Rs.)	(0.79)	(1.08)	(0.34)	(0.95)	(1.27)	(0.36)
	2. Diluted (Rs.)	(0.79)	(1.08)	(0.34)	(0.95)	(1.27)	(0.36)

Notes: The above is an extract of the detailed format of Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the said Results is available on the Stock Exchanges websites at www.bseindia.com, www.nseindia.com, and also on the Company's website www.prajayengineers.com. The above financials have been reviewed and recommended by the Audit Committee and have been approved and taken on record by the Board of Directors at its meeting held on 11-11-2023. The Limited Review as required under Regulation 33 of the SEBI (Listing Obligation and Disclosure Requirements) Regulations, 2015 has been completed by the Statutory Auditors of the Company.

For **Prajay Engineers Syndicate Limited**

Sd/-
D. Vijaysen Reddy
(Chairman and Managing Director)
Din:00291185

Place: Hyderabad
Date: 11th November, 2023

ఓట్ల విభజనకే బిజెపి కమిటీ

- చిన్న రాజ్యాంగ సవరణతో వర్గీకరణ చేయొచ్చు
- దామోదర రాజనర్సింహా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేవలం ఓట్ల విభజన కోసమే ఎస్‌సిల వర్గీకరణపై బిజెపి కమిటీ వేస్తోందని సిడబ్ల్యుసి సభ్యులు దామోదర రాజనర్సింహ విమర్శించారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్న రాజ్యాంగ సవరణతో ఎస్‌సిల వర్గీకరణ చేయొచ్చని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వర్గీకరణకు అనుకూలంగా ఉందని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్ వేసిన కమిటీ చిన్న రాజ్యాంగ సవరణ చేస్తే సరిపోతుందని నివేదిక ఇచ్చిందని గుర్తుచేశారు. అది చేయకుండా బిజెపి మళ్లీ ఎందుకు కమిటీ వేస్తుందంటూ ఆయన ప్రశ్నించారు. ఎన్నికల్లో కులాలను ఉపయోగించుకునేందుకే బిజెపి ఎత్తుగడ అని విమర్శించారు. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలోనే వర్గీకరణ కోసం అసెంబ్లీ తీర్మానించిందని తెలిపారు. దళితులు, మాదిగలు అన్ని విషయాలను గమనిస్తున్నారనీ, వారంతా కాంగ్రెస్ వెంబడి ఉన్నారన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మేధస్సును కాంగ్రెస్ పార్టీ గుర్తించిందనీ, అనేక మంది దళితులకు అవకాశాలను కల్పించిందని తెలిపారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం కుంగిపోతే ప్రధాని మోడీ ఒక్క మాట మాట్లాడలేదని విమర్శించారు. ప్రధాని మోడీ ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తానని ఇచ్చిన హామీ వీడియోను ప్రదర్శించారు. ఇస్తానన్న రూ.15 లక్షలు ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో గిరిజనులు

- అమలుకు నోచుకోని వాగ్దానాలు
- పోరాటాలతో సాధించుకున్న డిమాండ్లు
- అదే అభివృద్ధిగా సర్కార్ ప్రచారం

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

బిఆర్ఎస్ అధికారంలోకి రావటానికి ముందు, వచ్చిన తర్వాత గిరిజనులకిచ్చిన వాగ్దానాలు నీటిమూటలయ్యాయి. గిరిజన బంధు, పది శాతం రిజర్వేషన్ల అమలు, రాజ్యాంగ హక్కులను కాపాడటంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలమైంది. పోడు సాగుదారులందరికీ పట్టాలిస్తామంటూ అసెంబ్లీ సాక్షిగా వాగ్దానం చేసి, నాలుగు లక్షలమందికి ఇచ్చామంటూ సిఎం ప్రచారం చేసుకుంటున్నారు. ఇచ్చింది మాత్రం రెండు లక్షలకు దాటలేదు. వాస్తవంగా రాష్ట్రంలో గిరిజనులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారు. ఎంతో అభివృద్ధి చేసినట్టు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నా... పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఈ నేపథ్యంలోనే గిరిజనులు తమ సమస్యలు పరిష్కరించాలని పలు దఫాలుగా అనేక రూపాల్లో ఆందోళనలు నిర్వహించారు. పోడు భూముల పట్టాల కోసం నిర్విరామ పోరాటాలు చేపట్టారు. దాంతో ప్రభుత్వం దిగివచ్చింది. గిరిజనులకు పోడు పట్టాలిస్తామంటూ వాగ్దానం చేసింది.

ఇచ్చింది కొంచెమే

పోడు భూములకు పట్టాల కోసం అనేక పోరాటాలు సాగాయి. చివరకు 11లక్షల ఎకరాలకు సాగు పట్టాలిస్తామంటూ సిఎం కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు. ఆ తర్వాత 4.15లక్షల ఎకరాలకు పంపిణీ చేస్తామంటూ మాట మార్చారు. చివరకు రెండు లక్షల ఎకరాలకు పట్టాలిచ్చి చేతులు దులుపుకున్నారు. వాస్తవంగా అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం దరఖాస్తు పెట్టుకున్న వారందరికీ పట్టాలివ్వాలి. దానికి భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం కొద్ది మందికి మాత్రమే లాంఛనంగా ఇవ్వడం గమనార్హం.

ఆలస్యంగా రిజర్వేషన్ల పెంపు

తొమ్మిదేండ్లుగా గిరిజ సంఘాలు రిజర్వేషన్లు పెంచాలని ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. దీంతో ప్రభుత్వం అనివార్యంగా ఆరు శాతం నుంచి పది శాతానికి రిజర్వేషన్లు పెంచుతూ జిఒ నంబర్ 33ను విడుదల చేసింది. చట్టబద్దత కోసం కేంద్రంతో పోరాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. పైగా రిజర్వేషన్లు పెంచినట్టు దండిగా ప్రచారం చేసుకుంటుంది. కానీ..విద్య, ఉద్యోగ, ఇతర సౌకర్యాలకు సంబంధించి ఈ రిజర్వేషన్ పెంపుదల ఇప్పటి వరకు ఒక్కరికి కూడా ఉపయోగపడలేదని గిరిజనులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

గ్రామ పంచాయతీలుగా తాండాలు

తాండాలను గ్రామ పంచాయతీలుగా చేయాలనే డిమాండ్‌పై గిరిజన సంఘాలు పోరాడాయి. చివరకు 3,146 తాండాలను గ్రామ పంచాయతీలుగా ప్రభుత్వం ప్రకటించింది. అయితే..వాటికి మౌలిక సదుపాయాల కల్పించటంలో సర్కారు పూర్తిగా విఫలమైంది. నిధులు కేటాయించలేదు. రెవెన్యూ హోదా కల్పించలేదు. దీంతో ఆదాయం తగ్గిపోయింది. అభివృద్ధి లేదు. ప్రతి సమస్య పరిష్కారానికి సర్పంచ్‌లు అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. చేసిన పనులకు బిల్లులు రాక, తెచ్చిన అప్పులు సకాలంలో తీర్చలేక ఇప్పటికే 15మంది సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ దుస్థితి మారాలి. అందుకు పోరాటాలే శరణ్యమని సంఘాలు చెబుతున్నాయి. దరఖాస్తు చేసుకున్న వారందరికి స్వయం ఉపాధి కోసం రుణాలు అందించాలని కోరుతూ గిరిజన సంఘాలు పోరాటాలు నిర్వహించాయి. ఆ పోరాటాలను ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ట్రైకార్ ద్వారా రుణాలు ఇవ్వటంలో విఫలమైంది. దరఖాస్తుల స్వీకరణలో నూ స్పష్టత లేదు. నిధులు కేటాయించటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని గిరిజన సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

పోరాటాల ఫలితమే

నిర్విరామంగా గిరిజనులు చేసిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చింది. అనివార్యంగా కొన్ని సమస్యలను పరిష్కరించింది. పరిష్కరించాల్సిన సమస్యలు ఇంకా చాలానే ఉన్నాయి. వీటి కోసం భవిష్యత్‌లో మరిన్ని ఐక్య పోరాటాలకు గిరిజన సంఘాలు సన్నద్ధమవుతున్నాయి.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

భువనగిరిలో సిపిఎం అభ్యర్థి నర్సింహకు సంపూర్ణ మద్దతు

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నవంబర్ 30న జరిగే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో భువనగిరి నియోజకవర్గ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న కొండమడుగు నర్సింహకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక, సామాజిక అసమానతలు భారీగా పెరిగిపోతున్న క్రమంలో, వాటి నివారణకు కృషి చేస్తున్న నర్సింహ సిపిఎం అభ్యర్థిగా పోటీలో ఉన్నారన్నారు. తాను ఎమ్మెల్సీగా ఎన్నికైన నాటి నుంచి ఆర్థిక, సామాజిక అసమానతలు తొలగిపోవాలని, ప్రజలందరికీ అభివృద్ధి ఫలాలు అందాలని కృషి చేస్తున్నానన్నారు. కొండమడుగు నర్సింహ అదే లక్ష్యంతో పనిచేస్తున్నారని తెలిపారు. అందువల్లే ఆయనకు తన సంపూర్ణ మద్దతు తెలుపుతూ, భువనగిరి నియోజకవర్గ ప్రజలు ఓటు వేసి నర్సింహను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల, ఉపాధ్యాయుల ప్రయోజనాలను దారుణంగా దెబ్బతీస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల ప్రభుత్వాలకు కూడా ఎలాంటి ప్రయోజనమూ లేదన్నారు. ఈ పథకంలో ఉద్యోగుల వాటా, ప్రభుత్వ వాటా డబ్బు మొత్తాన్ని పెట్టుబడిదారులకు అప్పనంగా అర్పించడమే కన్పిస్తోందన్నారు. కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని నికరంగా వ్యతిరేకించినవని తెలిపారు. ఈ సమావేశంలో నర్సింహ, రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, నాయకులు దాసరి పాండు, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, వడ్డబోయిన వెంకటేష్, ఈర్లపల్లి ముత్యాలు పాల్గొన్నారు.

మోడీ మొసలి కన్నీరు

- ఇన్నేళ్లు వర్గీకరణ బిల్లు ఎందుకు పెట్టలేదు?
- మాదిగల ఓట్ల కోసమే కొత్త నాటకం : కెవిపిఎస్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

'అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మాదిగల విశ్వరూప మహాసభకు హాజరైన ప్రధాని మోడీ మాదిగల పట్ల మొసలి కన్నీరు పెట్టారు. పదేండ్లుగా దేశంలో అధికారంలో ఉండి, పార్లమెంట్‌లో ఎస్‌సి వర్గీకరణ బిల్లు పెట్టకుండా మాదిగల ఓట్ల కోసం కమిటీ వేస్తానని కొత్తనాటకానికి తెరలేపారు' అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్ వెస్లీ, టి స్కైలాబ్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. మాదిగలను మనువాదం వైపు నడిపించటానికి మందకృష్ణ మాదిగను పావుగా వాడుకోనున్నదని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని మోడీ సర్కారు కార్పొరేట్లకు కట్టబెడుతున్నదనీ, ప్రయివేట్ పరిశ్రమల్లో రిజర్వేషన్లు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్న రిజర్వేషన్లకే విఘాతం కలిగిస్తున్నదని తెలిపారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపైన 300 రెట్లు దాడులు పెరిగాయని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ చట్టాన్ని నీరుగారుస్తున్నదని పేర్కొన్నారు. దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించకుండా ప్రణాళికా సంఘాన్ని ప్రయోగించిందని తెలిపారు. పదేండ్ల కాలంలో వర్గీకరణ గురించి మోడీ పల్లెత్తు మాట మాట్లాడలేదని గుర్తు చేశారు. మోడీ దగ్గర మాదిగల ఆత్మగౌరవాన్ని మందకృష్ణ తాకట్టు పెట్టటం విచారకరమని పేర్కొన్నారు.

నేను లోకల్.. నన్ను గెలిపించండి..

- ప్రజల పక్షం పోరాడే కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపండి
- జూలకంటి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మిర్యాలగూడలో 45 సంవత్సరాలుగా నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్నాను.. నేను మీ వాడిని.. నేను లోకల్.. నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపించండి.. చట్టసభల్లో కమ్యూనిస్టులు ఉంటేనే ప్రజాపక్షం ఉంటుంది.. అని సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి విస్తృత ప్రచారం చేశారు. ఆదివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపు, ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో వాకర్స్‌ను, ఇండోర్ స్టేడియంలో క్రీడాకారులను, రైతు బజార్‌లో కూరగాయలు, పండ్లు, నిత్యావసర వస్తువులు అమ్మే వారిని కలిసి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల కోసం పోరాడే కమ్యూనిస్టు నాయకులు అసెంబ్లీకి వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

క్రీడాకారులతో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

తనను గెలిపిస్తే ప్రజా సమస్యలపై మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. మీ వాడిగా నన్ను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ప్రచారంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, పరుశు రాములు, వధూద్, పల్లా బిక్షం, దేవయ్య, శివ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛ, సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- క్రైస్తవ సమావేశంలో రేవంత్ రెడ్డి
- మణిపూర్‌ను చూసి నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

స్వేచ్ఛ, సామాజిక న్యాయం, రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే దక్కుతాయని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్టియన్ డిక్లరేషన్ ఫర్ పొలిటికల్ పార్టీస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికలు కేవలం రాష్ట్రంలో ప్రభుత్వ మార్పుకే పరిమితమైనవి కావనీ, కేంద్రంలో బిజెపి మతోన్మాద ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు పునాది అని చెప్పారు. బిజెపి పాలనలో మణిపూర్ దయనీయమైన పరిస్థితిని చూసి ఎన్నికల్లో ఒక నిర్ణయానికి రావాలని ఆయన సూచించారు. తెలంగాణలోనూ క్రైస్తవులకు మతస్వేచ్ఛను పూర్తిగా అనుభవించలేని పరిస్థితులున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ చరిత్రను క్రీస్తు పూర్వం, క్రీస్తు శకంగా విభజించినట్టుగానే తెలంగాణ సమస్యలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడక మునుపు, ఏర్పడిన తర్వాత బేరీజు వేసుకోవాలని సూచించారు. మానవాళి కోసం క్రీస్తు త్యాగం చేసినట్టుగానే తెలంగాణ ప్రజల కష్టాలను తీర్చేందుకు సోనియాగాంధీ త్యాగం చేశారన్నారు. ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చూసి భయపడే పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయని, అలాంటి పరిస్థితుల నుంచి స్వేచ్ఛ కోసం కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీయే తిరిగి ప్రజలకు స్వేచ్ఛనిస్తూ, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తుందని తెలిపారు. డిసెంబర్ మాసమంటే అద్భుతాల నెల అంటారనీ, 2009 డిసెంబర్ తొమ్మిదిన తెలంగాణ ప్రకటన వచ్చిందని, 2023 డిసెంబర్ తొమ్మిదిన కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. క్రైస్తవ నాయకులు ఇచ్చిన డిక్లరేషన్ ప్రజలకు ఉపయోగపడుతుందని, దాన్ని ఆమోదించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.

ఆరు గ్యారెంటీలు కాదు.. ఆరు నెలలకో సిఎం

- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలతో కుల్కచర్లకే మొదటగా సాగునీరు
- మంత్రి కెటిఆర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వారు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు ఏమో కానీ ఆరు నెలలకు ఓ సిఎం మాత్రం తప్పకుండా మారతారని మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. 'కరెంట్ కావాలో.. కాంగ్రెస్ కావాలో..' ప్రజలు తేల్చుకోవాలన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి మహేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో కుల్కచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోలో మంత్రి కెటిఆర్ మాట్లాడారు. 'నేను మిమ్మల్ని ఒకటే కోరుతున్నా.. ఎన్నికలు వచ్చాయంటే ఆగం కావొద్దు.. నిదానంగా మంచి చెడు ఆలోచించాలి' అని ప్రజలను కోరారు. కెసిఆర్ ఒక్కడిని ఎదుర్కోవటానికి ఢిల్లీ నుంచి గెస్ట్‌లు దిగుతున్నారని, వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. హనుమంతుని గుడి లేని ఊరూ లేదు.. కెసిఆర్ ప్రభుత్వ పథకాలు అందని ఇల్లు లేదని తెలిపారు. గిరిజనుల రిజర్వేషన్లు 10 శాతానికి పెంచామని, తండాలను పంచాయతీలు చేశామని, పోడు భూములకు పట్టాలు ఇచ్చామని చెప్పారు. ప్రతి తండాలో సేవాలాల్ భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ముందుగా కుల్కచర్ల మండలానికే సాగునీరు వస్తుందన్నారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న కెటిఆర్

రాష్ట్రంలో బిఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే మరో నాలుగు కొత్త పథకాలు తీసుకువస్తామన్నారు. రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు కెసిఆర్ బీమా పథకం అమలు చేస్తామని, గ్రామాల్లో మహిళల సౌకర్యం కోసం మహిళా భవనాలను నిర్మిస్తామని తెలిపారు. గండ్వీడ్, మహమ్మదాబాద్ మండలాలను తిరిగి వికారాబాద్ జిల్లాలో కలుపుతామన్నారు. ఎమ్మెల్యే మహేష్ రెడ్డిని మరో మారు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలను అభివృద్ధి చేశామని, మరోసారి ఆశీర్వదించండి, మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో మంత్రి మహేందర్ రెడ్డి, ఎంపి రంజిత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కాసాని వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులను హెచ్చరిస్తున్న పోలీసులు

బిఆర్ఎస్ ప్రచారాన్ని అడ్డగించిన గ్రామస్తులు

- పథకాలపై నిలదీత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి ప్రచారం నిమిత్తం వచ్చిన బిఆర్ఎస్ నాయకులను సోమవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రచార రథం గ్రామానికి చేరగానే మాజీ సర్పంచ్ ఎల్లంకి గీత భర్త వెంకట్‌రెడ్డి, కొందరు కలిసి రైతుల రుణమాఫీ కాలేదని నాయకులను నిలదీశారు. బిసి బంధుకు ఇష్టానుసారంగా ఎంపిక చేశారని ఆరోపించారు. కొందరికి మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ప్రశ్నించారు. వారిని మాజీ ఎంపిటిసి మంజుల భర్త రేకులపల్లి సంతోష్‌రెడ్డి నెట్టేయడంతో గొడవ ప్రారంభమైంది. సమాచారం అందుకున్న రాజగోపాల్‌పేట ఎస్ఐ మోహన్ రెడ్డి పోలీసులతో గ్రామానికి చేరుకున్నారు. ఎవరైనా ఎన్నికల ప్రచారాన్ని అడ్డుకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

విజయుడి నామినేషన్ పెండింగ్‌లో పెట్టండి : కాంగ్రెస్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అలంపూర్ బిఆర్ఎస్ అభ్యర్థి విజయుడు సమర్పించిన నామినేషన్‌ను పెండింగ్‌లో పెట్టాలని ఎన్నికల సంఘాన్ని కాంగ్రెస్ పార్టీ కోరింది. ఈ మేరకు టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ ఒక ప్రకటన విడుదల చేశారు. విజయుడు పుల్లూరు గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న విజయుడు రాజీనామా చేసినట్టు గాని, రాజీనామా ఆమోదం పొందినట్టు గాని సమాచారం లేదని తెలిపారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంపత్ కుమార్ అభ్యంతరం వ్యక్తం చేసినట్టు గుర్తుచేశారు. విజయుడు నామినేషన్ విషయంపై తాము ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. విజయుడుపై పూర్తి సమాచారం వచ్చే వరకు ఆ నామినేషన్‌ను పెండింగ్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు.

ఎండిన జూరాల చివరి ఆయకట్టు

- పశువుల మేత కోసం 30 వేల ఎకరాలు
- వారబందీతో నెర్రెలు బారిన సాగు భూములు
- మిర్చి, వరి, మినుములకు భారీ నష్టం
- ఎకరా వరికి రూ.45 వేలు, మిర్చికి రూ.80 వేలు పెట్టుబడి
- చేతికి రాకుండానే కుల్లారిన పంటలు
- ఆందోళనలో అన్నదాతలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

చిన్నంబావి మండలం కాలూరు గ్రామానికి చెందిన చిన్న కురుమూర్తి తనకున్న ఐదెకరాలతో పాటు మరో ఐదెకరాలు కౌలుకు తీసుకొని పంటలు సాగుచేశారు. మినుము, వరి పంట సాగు చేశారు. వాటి పెట్టుబడికి రూ. రెండు లక్షలు కాగా, పొలం కౌలు రూ.లక్ష అయింది. కాగా, సాగునీరు రాక పంట పూర్తిగా ఎండిపోయింది. పంట చేతికి వస్తే.. అప్పులు తీరుతాయనుకుంటే కొత్త అప్పు అయ్యిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

వెల్లూరు గ్రామానికి చెందిన రైతు తిరుపతయ్య మూడు ఎకరాల్లో వరి, ఐదు ఎకరాల్లో మక్క పంటను సాగు చేశారు. ఎకరాకు రూ. 40 వేల ఖర్చు అయింది. కాగా, సాగునీరు అందక వేసిన పంట పూర్తిగా ఎండిపోవడంతో పశువులకు వదలిపెట్టారు.

పొట్టలో కంకి పెట్టుకొని.. మరికొన్ని రోజుల్లో పంట చేతికి వచ్చే దశలో జూరాల నుంచి చివరి ఆయకట్టుకు సాగు నీరు ఆగిపోయాయి. వారబందీతో మొదటి పొలాలకు మాత్రమే సాగునీరు అందడంతో చివరి పంట పొలాలకు నీళ్ల లేక నెర్రెలు బారి ఎండిపోయాయి. దాంతో వరి, మిర్చి, మినుము పంటలను పశువులకు వదలిపెట్టారు. ఎకరాకు రూ. 40 వేల నుంచి రూ.లక్షల్లో ఖర్చు చేసిన రైతులకు అప్పులు మిగిలాయి. సాగునీటి అధికారుల మాటలు నమ్మి సాగు చేసిన రైతులకు పరిహారం అందివ్వాలని రైతులు, రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

జూరాల చివరి ఆయకట్టు అయిన పెంట్లవెల్లి, చిన్నంబావి, వీపనగండ్ల, పాన్‌గల్, పెబ్బేర్ తదితర మండలాలకు సాగునీరు అందడంలేదు. ప్రతి ఏటా ఇదే పరిస్థితి నెలకొంది. పంట చేతికి వచ్చే దశలో నీరు నిలిపేయడం వల్ల వేలాది ఎకరాలు ఎండిపోతున్నాయని రైతులు తెలిపారు. ఈ ఏడాది అధికారిక లెక్కల ప్రకారమే 30 వేల వరి, మిర్చి, మినుము, పంటలు పూర్తిగా ఎండిపోయాయి. ప్రధానంగా చిన్నంబావి మండల పరిధిలోనే ఎల్లూరు, చిన్నమరూరు, పెద్దమరూరు, అయ్యవారిపల్లి, కాలూరు, చెల్లెపాడు, కొప్పునూరు తదితర గ్రామాల పరిధిలోనే పది వేల ఎకరాలు ఎండిపోయింది. కొప్పునూరు గ్రామానికి చెందిన కత్తి తిరుపతయ్య తనకున్న మూడు ఎకరాల్లో వరి, మినుములు సాగు చేశారు. ఎకరాకు రూ.60 వేలు పెట్టుబడి అయింది. అదే గ్రామానికి చెందిన జయన్న మూడు ఎకరాలు, రైతు శ్రీనుకు చెందిన ఆరు ఎకరాలు పూర్తిగా ఎండిపోయింది. వెల్లూరు గ్రామానికి చెందిన మద్దిలేటి ఐదు ఎకరాలలో వరి 14 ఎకరాలలో మినుము, మూడెకరాలలో మక్క పంట సాగు చేశారు. నీళ్లు ఆగిపోవడంతో పంట పూర్తిగా ఎండి పోయింది. సాగునీటి అధికారులు ఇచ్చిన ఆదేశాల ప్రకారమే సాగు చేశామని, కానీ మొదటి ఆయకట్టుకు నీరు వదలి చివరి ఆయకట్టు భూములకు అన్యాయం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిన పంటలకు అధికారులే బాధ్యత వహించాలని రైతులు అంటున్నారు. నష్టపోయిన పంటలకు పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని పలు రైతు సంఘాలు కోరుతున్నాయి.

ఎండిపోయిన కాలువ

14 ఎకరాలు పూర్తిగా ఎండింది

- కురుమయ్య కాలూరు, చిన్నంబావి, వనపర్తి జిల్లా

14 ఎకరాల్లో వరి, మినుము పంటలను సాగు చేశాను. వరి ఎకరాకు రూ.45 వేలు, మినుముకు రూ.40 వేలు ఖర్చు అయింది. ఇంకా కౌలు ఎకరాకు రూ.10 వేలు ఇచ్చాను. ఇంత ఖర్చు చేసి సాగు చేసినా నీరు లేక పంటలు పూర్తిగా ఎండిపోయాయి. మమ్ములను పట్టించుకునే నాథుడే లేడు.

మమ్ములను ఆదుకోవాలి.. లేకుంటే మరణమే శరణ్యం

- తిరుపతయ్య, వెల్టూరు, పెద్దదగడ, చిన్నంబావి మండలం వనపర్తి జిల్లా

చివరి ఆయకట్టుకు సాగునీరు అందక ప్రతి ఏటా ఇదే పరిస్థితి నెలకొంటుంది. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. మరో 10 రోజులు పోతే ఎండిన ఆనవాళ్లు లేకుండా పోతాయి. ఇప్పటికైనా ఎండిపోయిన పంటలను పరిశీలించి, పంట నష్టం చూసి పరిహారం ఇప్పించండి. లేకపోతే మాకు మరణమే శరణ్యం.

ఎండిన పంటలను పరిశీలించి పరిహారం చెల్లించాలి.

- రాజేందర్‌గౌడ్, రైతు సంఘం మండల కార్యదర్శి, చిన్నంబావి, వనపర్తి

చిన్నంబావి మండల పరిధిలో సుమారు 10 వేల ఎకరాలు వరి, వేరుశనగ, మిర్చి మినుము, మక్క పంటలు ఎండిపోయాయి. ప్రతి ఏటా ఇదే పరిస్థితి ఉంటుంది. అధికారుల మాటలు నమ్మి సాగు చేసిన రైతులకు వారే భరోసా కల్పించాలి. వెంటనే పరిశీలన చేసి పరిహారం అందివ్వాలి. లేకపోతే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు.

ఆ సీట్లల్లో టఫ్ ఫైట్

- హేమాహేమీల బరి
- జనం చూపంతా అటువైపే
- సత్తా చాటేయత్నంలో బడా నేతలు

ప్రజాశక్తి-హైదరాబాద్ బ్యూరో

ఎన్నికలు...ప్రజాస్వామ్యానికి ప్రతీక. రాజ్యాంగం కల్పించిన హక్కు. జనం పిడికిలి బిగించడానికి ఉన్న అవకాశం. గొంతు పెకిలించే రణనినాదం. ప్రజలు స్వేచ్ఛగా తమ పాలకులను ఎన్నుకునే అపురూపమైన విధానం. దేశంలో ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అందులో తెలంగాణ ఎన్నికలు దేశాన్ని ఆకర్షిస్తున్నాయి. ఖరీదైన ఎన్నికలంటూ భారీగా ప్రాపగండా జరుగుతున్న వేళ ఉద్ధండులైన నేతలు బరిలో దిగారు. దీంతో ఆసక్తినిరేపుతున్నాయి. భారీ కప్పదాట్ల మధ్య అసెంబ్లీ ఎన్నికలకు మరో 19 రోజుల సమయమే మిగిలింది. ఈనెల 30న పోలింగ్ నేపథ్యంలో ప్రచారం ఊపందుకున్నది. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను సుమారు 20 నుంచి 25 స్థానాల్లో గట్టి పోటీ నెలకొంది. ప్రధాన నేతలంతా తలపడుతుండటంతో బరి రంజుగా మారింది. సహజంగానే ఇప్పుడు కామారెడ్డిపై అందరిచూపు ఉంది. అక్కడ సిఎం కెసిఆర్, ప్రతిపక్ష నేత రేవంత్‌రెడ్డి పరస్పరం సవాల్‌చేసుకుంటున్నారు. ఆ తర్వాత గజ్వేల్‌లోనూ ఎన్నికపై జోరు చర్చ జరుగుతున్నది. ఇక్కడ సిఎం కెసిఆర్ , మాజీ మంత్రి ఈటల రాజేందర్ రంగంలో ఉన్నారు. ఇకపోతే పాలేరులో ఉద్దండులు పోటీ చేస్తున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపి తమ్మినేని వీరభద్రం, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బరిలో నిలిచారు.

సిరిసిల్లలో మంత్రి కెటిఆర్, సిద్ధిపేటలో హరీశ్‌రావు తమ ప్రత్యర్థులతో తలపడుతున్నారు. మధిరలో కాంగ్రెస్ నుంచి భట్టివిక్రమార్క, సిపిఎం నుంచి పాలడుగు భాస్కర్, ఖమ్మంలో మంత్రి అజయ్‌కుమార్, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పోటీలో ఉన్నారు. కరీంనగర్ నుంచి బండి సంజయ్‌కుమార్ పోటీచేస్తున్నారు. హుజురాబాద్, కొడంగల్, హుజూర్‌నగర్, కొల్లాపూర్, పాలకుర్తి, కోరుట్ల, ములుగు, సంగారెడ్డి, మల్కాజ్‌గిరి, మేడ్చల్, దుబ్బాక, మహేశ్వరం, మిర్యాలగూడ, నల్లగొండ, మునుగోడు, కొత్తగూడెం తదితర నియోజకవర్గాల్లో పోటీ రసవత్తరంగానే సాగుతున్నది. ఆయా స్థానాల్లో పోటీచేస్తున్న వారంతా తమ సత్తా నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్న బడానేతలే. తమకు తాము గెలవడంతోపాటు ఇతరులను విజయతీరాలకు చేర్చాల్సిన బాధ్యత ఉన్నవారు. వీరిలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూలకంటి రంగారెడ్డి, మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డితోపాటు సిట్టింగ్ ఎమ్మెల్యేలు జగ్గారెడ్డి, సీతక్క పోటీ చేస్తున్న ప్రముఖుల్లో ఉన్నారు. ప్రజలందరి చూపు ఆయా నియోజకవర్గాలపైనే ఉంది. పోలింగ్ దగ్గరపడుతున్నకొద్దీ చెమడొస్తున్నారు. సభలు, సమావేశాలు, రోడ్‌షోలు, ఇంటింటి ప్రచారం ద్వారా ప్రజల్లోకి దూసుకుపోయే ప్రయత్నాలు చేస్తున్నారు. ఎలా వీలైతే అలా జనం దగ్గరకు వెళ్లి ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు రకరకాల రాజకీయ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఈ ఎన్నికల్లో ఏకంగా ఏడుగురు ఎంపీలు పోటీచేస్తుండటం గమనార్హం.